నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ

1. నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ... అమ్మా నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ...

అమ్మా నువ్వే కనువిప్పవమ్మ సాంబశివునికీ... (2)

ఈబూది రేకలేంది సాంబశివునికీ... అమ్మా ఈబూది రేకలేంది సాంబశివునికీ అమ్మా ఈ డమరుక

మోతలేంది సాంబశివునికీ... (2)

వీభూదీ రేకలే మీ నొసటి గీతలు... వీభూదీ రేకలే మీ నొసటి గీతలు... ఈ డమరుక నాదములే మీ

వేదములు...

2. అమ్మా నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ... నువ్వే కనువిప్పవమ్మ సాంబశివునికీ... (2)

బుసగొట్టే పాములేంది సాంబశివునికీ... బుసగొట్టే పాములేంది సాంబశివునికీ...

అట్టలు గట్టిన జటలా సాంబశివునికీ...

బుసగొట్టే పాములేర మీ కోరికలూ... బుసగొట్టే పాములేర మీ కోరికలూ...

అట్టలు గట్టిన జటలే పాతకంబులూ...

3. అమ్మా నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ... నువ్వే కనువిప్పవమ్మ సాంబశివునికీ... (2)

కంటినిండ మంటలేంది సాంబశివునికీ... కంటినిండ మంటలేంది సాంబశివునికీ...

నెత్తిమీద నీల్లెందే సాంబశివునికీ...

కంటిలోని మంటేగద కామదహనమూ... కంటిలోని మంటేగద కామదహనమూ...

నెత్తిమీద గంగేకద పాపహరణమూ...

4. అమ్మా నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ... నువ్వే కనువిప్పవమ్మ సాంబశివునికీ... (2)

చేతిలో త్రిశూలమేంది సాంబశివునికీ... చేతిలో త్రిశూలమేంది సాంబశివునికీ...



Contributed By: Raghava Kompella

గొంతులోన ఇసమేందే సాంబశివునికీ...

చేతిలో త్రిశూలమే సంహారమురా... చేతిలో త్రిశూలమే సంహారమురా...

గొంతులోని విషమే మీ సంరక్షణరా...

5. అమ్మా నువ్వైనా చెప్పవమ్మ సాంబశివునికీ... నువ్వే కనువిప్పవమ్మ సాంబశివునికీ... (2)

కాటిలో విహారమేంది సాంబశివునికీ... కాటిలో విహారమేంది సాంబశివునికీ...

చేతిలో కపాలమేంది సాంబశివునికీ... కడకువల్లకాడేకద మీ నివాసమూ...

కడకువల్లకాడేకద మీ నివాసమూ... కపాలమే కదా కడకు మీ విలాసమూ...

www.telugulyrics.org



Contributed By: Raghava Kompella